ప్రజాశక్తి
బుధవారం 7 ఆగస్టు 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



‘ఉపాధి’ పనులు పరిశీలన

ప్రజాశక్తి - వలేటివారిపాలెం :ఉపాధి హామీ పథకం కింద మండలంలో పనిచేస్తున్న గ్రామీణ ప్రాంత కూలీలకు రోజువారీ వేతనం రూ300 వచ్చేలా పని చేయించాలని ఉపాధి హామీ పథకం ఎపిడి జె బాబురావు సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం మండలంలోని శామీర పాలెం, శాఖవరం గ్రామల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సిబ్బందితో కలిసి ఎపిడి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధి పథకం పనికి వచ్చే కూలీలు పని ప్రదేశంలోకి వచ్చిన సమయం నుంచి 4 గంటలు కచ్చితంగా పని చేయాలని చెప్పారు. మండల ఎపిఒ కె టి ఉమామహేష్, టి ఏ లు సిహెచ్ ప్రసాద్, నవులూరి సునీత, కె శ్రీను ఉన్నారు.

పనులను పరిశీలిస్తున్న ఎపిడి

నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

దెబ్బతిన్న పొలాలను పరిశీలించిన ఎపి రైతు సంఘం

రైతులతో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు :ముత్తుకూరు మండలం, నేలటూరు గ్రామంలోని శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ విద్యుత్ కేంద్రం (ఏపి జెన్కో పరిశ్రమ)కు చెందిన యాష్‌పాండ్ గండిపడిన కారణంగా దెబ్బతిన్న పంటపొలాలకు చెందిన రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం అందజేసి ఆయా కుటుంబాలను తక్షణమే ఆదుకోవాలని ఏపి రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాయకులు ఏపీ జెన్కో యాష్ పాండు గండిపడి పంట పొలాల్లోని దెబ్బతిన్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత రైతాంగం తమకు జరిగిన అన్యాయాన్ని ఏపి రైతు సంఘం దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాలిరెంగయ్య మాట్లాడుతూ ఏపీ జెన్కో యాష్ పాండు అధికారుల నిర్లక్ష్యం కారణంగా నాసిరకమైన కట్టడాలు నిర్మించడంవల్ల జరగరాని నష్టం చోటు చేసుకుందన్నారు. ఈ ఘటన వల్ల చుట్టుపక్కల ఉన్న రైతుల పొలాల్లోకి యాష్ మొత్తం చేరిపోయి పంట పొలాలన్నీ దెబ్బతినిపోయినాయని వాపోయారు. ఈ థర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి వెలువడే అనేక రసాయనాలు, కాలుష్యం కారణంగా చుట్టుపక్కల గ్రామాలన్నీ అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూరన్నారు. యాష్‌పాండ్ గండి ఘటనలో ఆదుకొని ఎకరాకి మూడు లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. యాష్ పాండ్ ఆనుకుని ఉన్న దేవర దిబ్బ గిరిజన కాలనీ సురక్షిత ప్రాంతానికి తరలించాలన్నారు. అనంతరం రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పులిగండ్ల శ్రీరాములు మాట్లాడుతూ ఈ ఘటన చోటు చేసుకొని 4 రోజులు పూర్తి కావస్తున్నా గండిని పూడ్చేందుకు ప్రభుత్వం ఎటువంటి చర్యలూ తీసుకోలేదన్నారు. గండిని పూడ్చేందుకు నల్లరేగడి మట్టిని విని యోగించి, ట్రాక్టర్లతో తొక్కించి శాశ్వతమైనటువంటి కట్టడం నిర్మించాలని డిమాండ్ చేశారు. గతంలో నిర్మాణ పనులు నాసిరకంగా చేపట్టడం వల్లనే ఈ ప్రమాదం చోటు చేసుకుం దన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం విచారణ చేపట్టి కారణమైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. తీవ్రంగా నష్టపోయిన రైతు కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ యాష్ పాండ్ కి చుట్టుపక్కల ఉన్న వరకవిపూడి, పైనాపురం, నేలటూరు, ముసునూరువారి పాళెం, ఆముదాలపాడు, మిట్టపాళెం, తదితర గ్రామాల రైతులకి మూడు లక్షల రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నష్టపరిహారం చెల్లించని పక్షంలో పెద్ద ఎత్తున ఈ చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ఏపీ జెన్కో గేటు ఎదుట ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఓడూరి వెంకట కృష్ణయ్య, రైతు సంఘం ముత్తుకూరు మండల కార్యదర్శి బ్రహ్మదేవి మోహన్ రావు, మండల అధ్యక్షులు గోడ మలికొండయ్య , సభ్యులు చిట్టేటి సుధాకర్ రెడ్డి , పోత్రాజు, సలాం , నెల్లూరు వెంకటేశ్వర్లు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విరాళాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు

సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో

విరాళాలు సేకరణ

ప్రజాశక్తి-నెల్లూరు :సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో కేరళలోని వయనాడ్ వరద బాధితుల సహాయార్థం మంగళవారం విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, రూరల్ కార్యదర్శి బత్తుల కృష్ణయ్య హాజరయ్యారు. వయనాడ్ వరద బాధితుల సహాయార్థం సుందరయ్య నగర్ ఎ, బి, సి,డి, బ్లాక్ లు, పడారుపల్లి ప్రాంతంలో స్థానిక సిపిఎం శాఖల ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో రూరల్ కార్యదర్శివర్గ సభ్యులు కిన్నెర కుమార్ , కొండా ప్రసాద్ ,రూరల్ కమిటీ సభ్యుడు వీర్ల శ్రీనివాసులు ,శాఖ కార్యదర్శులు ఒంగోలు సుధీర్, కోలగట్ల సురేష్, కాకు కామయ్య పాల్గొన్నారు.

పంటలు పరిశీలన

ప్రజాశక్తి-గుడ్లూరు : రైతులందరూ విధిగా ఈ పంట నమోదు చేయించుకోవాలని ఎఒ రవికుమార్ తెలిపారు. గుడ్లూరు మండలం, అమ్మ వారి పాలెం లో సాగులో ఉన్న వరి పంటను మంగళవారం పరిశీలించారు. స్థానిక వ్యవసాయ కేంద్రంలో వ్యవసాయ సహాయకులు చేత ఈ పంట నమోదు చేయించుకోవాలన్నారు. ఈ పంట నమోదు చేసుకున్న వారికి పంట నష్టపరిహారం తోటి అనేక ప్రయోజనాలు పొందవచ్చునని ఏవో తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుల తోటి స్థానిక వ్యవసాయ సహాయకులు హరికష్ణ పాల్గొన్నారు.

రాజ్యాంగ పీఠిక తొలగింపు సరికాదు : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి-నెల్లూరు

3,6 తరగతుల పాఠ్య పుస్తకాలల్లో ప్రచురిస్తున్న రాజ్యాంగ పీఠికను తొలగించాలని ఎన్‌సిఈఆర్‌టి నిర్ణయిం చడం సరికాదని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ అభిప్రాయం వ్యక్తం చేసింది. మంగళవారం స్థానిక డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్ లో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడారు. భారత రాజ్యాంగ పీఠిక మన దేశాన్ని సర్వసత్తాక, సోషలిస్ట్, లౌకిక, ప్రజాస్వామ్య రిపబ్లిక్‌గా ప్రకటించిందన్నారు. దేశంలో నివసించే పౌరులందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం లభించేలా చూడడమే దీని ప్రధాన లక్ష్యమన్నారు. దేశ ఐక్యత, సమగ్రతలను కాపాడాలని, ప్రజల మధ్య సోదర భావాన్ని పెంపొందించాలని రాజ్యాంగ ప్రవేశిక కోరుకుంటుందన్నారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ పీఠిక తొలగించడం దారుణమన్నారు. ఎన్‌డిఎ ప్రభుత్వం 3, 6 తరగతుల కోసం నూతన పాఠ్యపుస్తకాలను ముద్రించిందన్నారు. వాటిల్లో పీఠికను తొలగించడం సరికాదన్నారు. పాఠ్యపుస్తకాలలో రాజ్యాంగ పీఠికను పొందుపరచడంతోపాటు భగత్ సింగ్ జీవిత చరిత్రను పొందుపరచాలని డిమాండ్ చేశారు చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ నగర కమిటీ సభ్యులు జీవన్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

రైతులను ఆదుకోవాలి : సిపిఐ

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలో సుమారు 434 మంది రైతులు తామ పొలాల్లో పండించిన రూ. రూ. కోట్ల విలువ చేసే వరిధాన్యం రైస్ మిల్లర్లకు విక్రయించినప్పటికీ వారికి నగదు చెల్లించకుండా వేధింపులకు గురిచేయడం సరికాదని సిపిఐ నగర కార్యదర్శి అరిగెల శాయి పేర్కొన్నారు. మంగళవారం రైతులను మోసగించి వారి ధాన్యానికి చెల్లించాల్సిన డబ్బులు మిల్లర్ల నుంచి రైతులకు ఇప్పించాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ గాంధీబొమ్మ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకూ నిర్వహించారు. అనంతరం ధర్నా చేపట్టారు. సిపిఐ నగర కార్యదర్శి అరిగెల శాయి మాట్లాడారు. జిల్లాలో దాదాపు 434 మంది రైతులు సుమారు రూ.4. 66 కోట్ల విలువ చేసే 2200 పుట్లు వరి ధాన్యం శ్రీ సాయిబాబా రైస్ మిల్ యజమాని శ్రీరామ్ శేఖర్ బాబుకు విక్రయించారన్నారు. ధాన్యాన్ని మరికొంత మంది వ్యక్తులు దొంగిలించి, వారివారి వ్యక్తిగత మిల్లుల్లో భద్రపరుచుకున్నారన్నారు. ధాన్యం అమ్మిన రైతులు తమకు నగదు చెల్లించాలని శ్రీరాం శేఖర్ బాబును నిలదీయగా ఆ ధాన్యాన్ని అమరా విక్రం,పి.ఆర్.సుధాకర్, శ్రీధర్,రాజశేఖర్, శివ అను వ్యక్తులు అపహరించి భద్రపరుకున్నారని సమాధానం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. దీనిపై రైతులు పలుమార్లు కలెక్టర్‌ను, పోలీసు ఉన్నతాధికారులు, మంత్రులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదన్నారు. ఈ ఉదంతంపై ప్రభుత్వం స్పందించి రైతులకు న్యాయం చేయాలన్నారు. సిపిఐ నాయకులు వాటంబేటి నాగేంద్ర, పి. లీలమోహన్, స్టాలిన్, వనజ, రైతులు వెంకటేష్ కుమార్, నరసింహ, చరణ్ ఉన్నారు.

ధర్నా చేస్తున్న సిపిఐ నాయకులు

కరకట్టపై జంగిల్ క్లియరెన్స్

ప్రజాశక్తి -కందుకూరు

రామతీర్థం జలాశయం కరకట్టపై జంగిల్ క్లియరెన్స్ కార్యక్రమాన్ని పురపాలక సంఘం మంగళవారం చేపట్టింది. కందుకూరు పట్టణంలో వేలాదిమందికి దాహార్తి తీరుస్తున్న రామతీర్థం జలాశయంపై తామర తంపరగా విస్తరించిన పిచ్చి మొక్కలను జెసిబి సహాయంతో జంగిల్ క్లియరెన్స్ నిర్వహించారు, ఈ సందర్భంగా కార్యక్రమానికి దిశ నిర్దేశం చేసిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు.

కరకట్టపై మొక్కలు తొలగిస్తున్న దృశ్యం

మాట్లాడుతున్న ఎంపిడిఒ బాలాజీ

పాఠశాలల పర్యవేక్షణకు కమిటీలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :పాఠశాలల పనితీరులను పర్యవేక్ష ణ కోసమే ప్రభుత్వం స్కూల్ మేనే జ్మెంట్ కమిటీ (ఎస్ఎంసీ)ల ప్రక్రియకు శ్రీకారం చుట్టిందని మండల వి ద్యాశాఖ అధికారి సన్నపురె డ్డి వేణుగోపాల్ రెడ్డి పేర్కొ న్నారు. మంగళవారం ఎంపిడిఒ కార్యాలయంలో మండలంలోని ప్రభుత్వ హెచ్‌ఎం లకు శిక్షణ, అవగాహనా కార్యక్రమం జరిగింది. ఎంపిడిఒ బాలాజీ, ఎంఇఒలు వేణు గోపాల్ రెడ్డి, జయరామా నాయుడు, రిసోర్స్ పర్సన్ ఖాదర్ బాషా, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు ప్రాథమిక, ప్రాథమి కోన్న త పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌పిలు పాల్గొన్నారు. ఎంఇఒ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం ప్రకారం పాఠశాల నిర్వహణ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 8న స్కూల్ మానే జ్మెంట్ కమిటీ ఎ న్నికలను నిర్వహిం చనున్నట్లు ఎంఇఒ వేణుగోపాల్ రె డ్డి తెలిపారు.

తప్పిన విద్యుత్ ప్రమాదం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :తృటిలో అతి పెద్ద విద్యుత్ ప్రమా దం తప్పింది. ట్రాన్స్ కో సిబ్బంది చొరవతో ప్రాణాపాయం తప్పింది. మండలంలోని ఇస్కపాలెం సెంటర్లో మంగళవారం ఉదయం విద్యుత్ హైటెన్షన్ విద్యుత్ తీగ తెగి జనా వాసాలపై తెగి పడింది. ఈ ప్రమాదం జరిగే కొన్ని క్షణాల ముందు ఈ తీగ కింద మహిళలు ఆ ప్రాంతంలో ఉన్నారు. వీరు అటు కదలడం హై టెన్షన్ విద్యుత్ వైరు తెగిపడడం ఒకేసారి జరిగింది. దీంతో ప్రాణాపాయం తప్పింది. తెగి పడిన వి ద్యుత్ తీగ నుంచి పెద్ద ఎత్తున మం టలు ఎగసి పడ్డాయి. సమాచా రం అందుకొన్న ట్రాన్స్ కో లైన్ మెన్ సు రేంద్ర, అసిస్టెంట్ లైన్ మెన్ లు పవర్ నిలిపివేయడమే కాకుండా ఘటనా స్థలికి చేరుకొని ప్రజలను అప్రమత్తం చేశారు.

జనసేన నాయకులు నారాయణకు నివాళి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలోని పాపిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన జనసేన నాయకులు వంగపూడి నారాయణ అంత్యక్రియలు మంగళవారం జరిగాయి. పాపిరెడ్డిపాలెం జనసేన పార్టీ మండల కార్యదర్శి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. చెన్నయ్‌లో చికిత్స పొందుతూ నారాయణ మృతి చెందారు. మంగళవారం నారాయణ అంత్యక్రియలు జరిగాయి. అంత్యక్రియల్లో నెల్లూరు, తిరుపతి, ప్రకా శం జిల్లాల కోఆర్డినేటర్ కో లా విజయ లక్ష్మి, నెల్లూరు జిల్లా ప్ర ధాన కార్యదర్శి గునుకుల్ కిషోర్, జనసేన పార్టీ సర్వేపల్లి ఇంచార్జ్ బొబ్బేపల్లి సురేష్ నాయు డు, జనసేన నాయకులు పోనుబోయిన ప్రసాద్ యాదవ్, టిపి గూడూర్ మండల గౌరవాధ్యక్షుడు కోసూరు నారాయణ, మహిళా అధ్యక్షురాలు జయసుధమ్మ, మండల నాయకులు, లచ్చయ్య పాల్గొన్నారు.

అన్నదానం మిన్న

ప్రజాశక్తి-కందుకూరు : ఆకలితో ఉన్న వారి ఆకలి తీరుద్దాం వాళ్ల కళ్ళల్లో ఆనందాన్ని చూద్దాం అనే నినాదంతో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం తిరివీధి సాయి కష్ణ, మంజు సాయి ప్రియాంక దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వారి సహకారంతో ఆదరణ అనాథ వద్ధాశ్రమంలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. పాపానా యుడు పేట లోని అనాథ మానసిక దివ్యాంగుల ఆశ్రమంలోని వారికి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు మాట్లాడారు.

‘ప్రకాశం’లో ముగిసిన శిక్షణ

ప్రజాశక్తి-కందుకూరు

కఠోర సాధనతో కార్పొరేట్ ఉద్యోగాలు సొంతం చేసుకోవచ్చని ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య ఉద్బోధించారు. క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్(జిఆర్‌టి) ముగింపు సందర్భంగా జరిగిన సభలో విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడారు. కష్టేఫలి నానుడిని నమ్మిన ప్రకాశం యాజమాన్యం విజయ పథానికి మూల కారణమన్నారు. హైదరాబాద్ ఉంచి శిక్షకులు పది రోజుల పాటు విద్యార్థులకు జిఆర్‌టి నిర్వహించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. పది రోజుల శిక్షణాంశాలను రోజు ఒక గంట ప్రాక్టీస్ చేస్తే 10 లక్షల రూపాయల వేతనం ఉద్యోగం సుసాధ్య మేనని రామయ్య అభయమిచ్చారు.హైదరాబాద్ మాక్స్ శిక్షణ సంస్థ చైర్మన్ కోటిరెడ్డి మాట్లాడుతూ సచిన్ టెండుల్కర్, సానియా మీర్జా తదితర జాతీయస్థాయి క్రీడాకారులు సైతం నిత్యం గ్రౌండ్లో ప్రాక్టీస్ చేసిన విషయాలను గుర్తు చేస్తూ, విద్యార్థులు కూడా నిత్యం ప్రాక్టీస్ చేస్తే కార్పొరేట్ ఉద్యోగం సులభతరం అన్నారు. గత ఐదారేళ్లలో ప్రకాశంలో వందలాది మంది విద్యార్థులు తమ సంస్థ శిక్షణతో %ఇజా%, విప్రో, హెచ్.సి.ఎల్ తదితర కార్పొరేట్ ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. ఉత్తమ ప్రతిభను కనపరిచిన 20 మంది విద్యార్థులకు నగదు అవార్డులను రామయ్య ద్వారా పంపిణీ చేయించారు.

మాట్లాడుతున్న కంచర్ల రామయ్య

రూ.10-15 లక్షల వార్షిక వేతనం

టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కె విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వంటి నగరాల స్థాయిలో వివిధ కోర్సుల శిక్షణ కనీస వ్యయంతో ఇప్పిస్తున్నామన్నారు. రోజూ ఒక గంట కూడా శిక్షణాంశాలపై ప్రాక్టీస్ చేయకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. 10-15 లక్షల ప్యాకేజీ తో కూడిన ఉద్యోగాలకు కనీసం వంద మందిని ఎంపిక చేయించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు.

వేరుశనగ రైతులకు అవగాహన

ప్రజాశక్తి ఉలవపాడు : మండలంలోని కరేడు పంచాయతీలోని అలగాయపాలెం, టెంకాయ చెట్ల పాలెం, గ్రామాల్లోని వేరుశనగ రైతులకు మంగళవారం వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో జాతీయ ఆహార భద్రత మిషన్ కింద సామూహిక ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్ర నిర్వహణలో భాగంగా సమగ్ర పోషకాల యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణపై శిక్షణ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కషి విజ్ఞాన కేంద్రం కందుకూరు సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ జి. ప్రసాద్ బాబు, కందుకూరు వ్యవసాయ సబ్ డివిజనల్ వ్యవసాయ సహాయ సంచాలకులు అనసూయ పాల్గొని మాట్లాడారు. శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకటేష్, డాక్టర్ జ్యోతి, మాయంక్, మండల వ్యవసాయ అధికారిని తిరుమల జ్యోతి, రైతు సేవా కేంద్ర వి. ఏ. ఏ వంశీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య వేడుకలకు ‘ప్రకాశం’ విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు : ప్రతి ఏటా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా ఎన్‌సిసి గ్రూప్ హెడ్ క్వార్టర్ వారు నిర్వహించే లోకల్ ఇండిపెండెన్స్ డే క్యాంప్ సెలక్షన్ ను గుంటూరు లో నిర్వహించారు. గుంటూరు గ్రూప్ పరిధిలో ఉన్నటువంటి 11 బెటాలియన్ల నుంచి 122 మంది ఎన్‌సిసి క్యాడెట్స్ పాల్గొనగా సీనియర్ డివిజన్ విభాగంలో 12 మంది ఎంపికయ్యారు. అందులో ఒకరు 34(ఎ) బిఎన్ ఎన్‌సిసి ప్రకాశం డిస్ట్రిక్ట్ పరిధిలో ఉన్నటువంటి 185(ఎ)అండర్ లో ఉన్నటువంటి ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ (కందుకూరు) ఎన్‌సిసి విద్యార్థి డి.లిఖిత్ కుమార్ ఎంపికయ్యారు. ఇది వరుసగా మూడవసారి ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ నుంచి ఎంపిక కావడం గర్వకారణంగా ఉందని ప్రకాశం యాజమాన్యం తెలిపింది.

ఎంపికైన ప్రకాశం ఎన్‌సిసి విద్యార్థి

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

నెల్లూరులో..

ప్రజాశక్తి-నెల్లూరు :నవజాత శిశువులకు తల్లిపాలు అమతతుల్యమైనవని, ప్రకతి ప్రసాదించిన అత్యుత్తమ పౌష్టికాహారం తల్లిపాలేనని జిల్లా ఇమ్మునైజేషన్ అధికారిణి డాక్టర్ ఉమామహేశ్వరి పేర్కొన్నారు. మంగళవారం పొదలకూరు రోడ్డు సెంటర్, జె.వి.యర్ కాలనీ, యు.పి.హెచ్.సి లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, కమ్యూనిటీ పారామెడికల్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిస్టిక్ ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డా.ఉమామహేశ్వరి మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరమన్నారు. యూ.పీ.హెచ్.సి.మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ కిరణ్ మాట్లాడారు. యూపి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రీనా భారతి, కోఆర్డినేటర్ కొండాపురం వెంకటేశ్వర్లు, సూపర్వైజర్లు జయలక్ష్మి, రమణి, పి.హెచ్.పి గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, కోశాధికారి దేవరకొండ శ్రీనివాసులు, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, విశ్రాంత ఏఎస్ఐ మహబూబ్బాషా, సభ్యులు శ్రీధర్ రావు, శంకర్రావు, రమేష్ ఉన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని ఐసిడిఎస్ నెల్లూరు అర్బన్ సిడిపిఒ అన్నపూర్ణమ్మ పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా నెల్లూరు అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని వెంకటేశ్వరపురం సెక్టార్, పరిధిలోని వైకుంటపురంలో తల్లిపాలు వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అంగనవాడి సూపర్వైజర్ లక్ష్మీరాజ్యం అంగన్వాడీ టీచర్లు లక్ష్మీ ప్రసన్న,నన్నెమ్మ, రవణమ్మ, భాగ్యలక్ష్మి,సుబ్బలక్ష్మి,శాంతి, వనజ, హసీనా, రాధమ్మ, మమత స్కూల్ హెడ్మాస్టర్, మెడికల్ ఆఫీసర్స్, ఏ ఎన్ ఎం లు, ప్యూర్ స్మైల్ డెంటల్ సర్వీస్ వారు, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు

ప్రజాశక్తి - లింగసముద్రం

మండలంలోని మొగిలిచర్ల అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు మంగళవారం నిర్వహించారు. సూపర్‌వైజర్ రాధా మాట్లాడుతూ ప్రతి బిడ్డ ఎదుగుదలకు తల్లిపాలే రక్ష అన్నారు. మొదటి ఆరు నెలల వరకు మీ శిశువుకు చనుబాలె ఆహారంగా ఇవ్వాలని సూచించారు. అంగన్వాడీ కార్యకర్తలు మార్తమ్మ, సులోచన, శ్రీదేవి,ప్రసన్న, ఓబులమ్మ ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కందుకూరులో..

ప్రజాశక్తి-కందుకూరు :పట్టణంలోని 25వ వార్డు కేసరిగుంట కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాలలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు జరిగాయి.ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్వైజర్ లక్ష్మీ దేవమ్మ మాట్లాడారు. అంగన్వాడి కార్యకర్తలు ఎన్ సుభాషిణి ,ఎస్కే రహతునీసా ఉన్నారు.

గుడ్లూరు : మండలంలో గుడ్లూరు, తెట్టు సెక్టార్ల పరిధిలో తల్లిపాల వారోత్సవాలు జరుగుతున్నాయి. పోట్లూరు, నాయుడుపాలెం గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలు సిడిపిఒ అరుణ ఆధ్వర్యంలో స్థానిక అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం నిర్వహిం చారు. పుట్టిన బిడ్డకి ముర్రుపాలు తప్పనిసరిగా పట్టించాలని సూపర్వైజర్ కామేశ్వరి తెలిపారు.

లింగసముద్రం మండలంలో..

గుడ్లూరులో..

వైద్యసేవలందిస్తున్న దృశ్యం

దంత వైద్యసేవలు అభినందనీయం

ప్రజాశక్తి-నెల్లూరు

గ్రామీణ ప్రాంత ప్రజల దంతాల రక్షణలో నారాయణ దంత వైద్య సేవలు ఎంతో అభినందనీయమని 25వ డివిజన్ కార్పొరేటర్ బద్దిపూడి నరసింహగిరి పేర్కొన్నారు. మంగళవారం ఓరల్ హైజిన్ డే సందర్భంగా బుజబుజ నెల్లూరు, శివాజీ కాలనీలోని ఎంపిపి స్కూల్లో నారాయణ డెంటల్ హాస్పిటల్, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం జరిగినది. ఈ శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నా నరసింహగిరి మాట్లాడుతూ గత 24 ఏళ్ళుగా జిల్లాతో పాటు పరిసర ప్రాంత వాసులకు దంత వైద్య రంగంలో విశిష్ట వైద్య సేవలందిస్తూ, గ్రామీణ ప్రాంత ప్రజల దంత సంరక్షణలో నారాయణ దంత వైద్య సేవలు ఎంతో అభినందనీయమని కొనియాడారు. జిల్లా పిహెచ్‌సి అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ మాట్లాడారు. స్టాఫ్ ప్రొఫెసర్ డా. ప్రతిమ, డా. మనోజ్ఞ, డా. సుప్రియ వైద్య సేవలు అందజేయగా దొడ్డక రమేష్, పిఆర్ఓ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దారుకు సత్కారం

ప్రజాశక్తి-కావలి : కావలి నూతన తహశీల్దారుగా సోమవారం బాధ్యతలు స్వీకరించిన పి.శ్రావణ్‌కుమార్‌ను, కావలి డివిజన్ రెవెన్యూ రిట్రైర్ల సంఘం అధ్యక్షులు, నెల్లూరు రిట్రైర్డ్ రెవెన్యూ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు ఎం.సిరాజ్ మొహిల్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాకప్పి బొకే అందజేసి సత్కరించారు. కావలి తహశీల్దారుతో ఆయన పెన్షనర్ల సమస్యలు వివరించారు. కావలి రెవెన్యూ రిట్రైర్డ్ అసోసియేషన్, రెవెన్యూ పెన్షనర్లతో పాటు ఇతర గౌరవ పెన్షనర్లకు అండగా ఉంటానని, వారి సమస్యలు పరిష్కరించడానికి తనవంతుగా సహకారము అందిస్తానని, పెన్షనర్లు తమను ఎప్పుడైనా కలవచ్చని తహశీల్దారు శ్రావణ్ కుమార్ తెలిపారు. కావలి రెవెన్యూ రిటైర్ సంఘం, పెన్షనర్ల తరఫున వారికి ధన్యవాదాలు తెలిపారు.

తహశీల్దార్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-మర్రిపాడు: మర్రిపాడు మండల నూతన తహశీల్దార్‌గా జె.స్వప్న మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల బదిలీలలో భాగంగా ఇతర జిల్లాల నుండి వచ్చిన తహశీల్దార్లను ఆయా మండలాలకు కేటాయించారు. సూళ్లూరుపేట ఆర్‌డిఒ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై మండల తహశీల్దార్‌గా విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో భూ సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తానన్నారు. ఏవైనా సమస్యలు ఉన్న యెడల ప్రజలు నేరుగా తమను కలవచ్చని సూచించారు.

తహశీల్దారును కలిసిన సిపిఐ నేతలు

ప్రజాశక్తి-కావలి : కావలి తహశీల్దారు కార్యాలయంలో మంగళవారం సిపిఐ నేతలు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, దమ్ము దర్గాబాబు కావలి తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టిన శ్రావణకుమార్‌ను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కావలి మండలంలోని భూ ఆక్రమణలు, రైతులు, ప్రజా సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలని తహశీల్దారును కోరారు.

10న ఎపిటిఎఫ్ మహాసభ

ప్రజాశక్తి-కోవూరు : ఏపి టీచర్స్ ఫెడరేషన్ సంస్థను స్థాపించి 80 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా జిల్లాలో విద్య, వైజ్ఞానిక మహాసభలు ఆగస్టు 10వ తేదీ రెండవ శనివారం నెల్లూరు పట్టణంలోని టౌన్ హాల్లో జరుగుతున్నాయని ఎపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు డాక్టర్ సయ్యద్ జిలీకర్ అలీ తెలిపారు. మహాసభల సందర్భంగా కోవూరు మండల విద్యాశాఖ అధికారులు రమేశ్, చెంచుకృష్ణ కార్యాలయ సిబ్బందిని ఎపిటిఎఫ్ ప్రతినిధులు రాజశేఖర్ శ్రీనివాసులుతో కలిసి ఆహ్వానించారు. విద్యారంగంలో సమకాలీన సమస్యల గురించి, ప్రస్తుత విద్యార్థులలో ఉన్న పెడధోరణుల గురించి మేధావుల విద్యారంగ నిపుణులతో చర్చించి, పరిష్కారాలను దానిని వేదికగా మలిచేందుకు మండలంలోని ఉపాధ్యాయులందరూ ఈ మహాసభలకు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

దూర విద్యా విధానానికి దరఖాస్తులు

ప్రజాశక్తి-అనంతసాగరం : మండల కేంద్రంలోని ఎస్‌ఆర్‌అండ్‌బి జూనియర్ కాలేజీలో ఓపెన్ ఇంటర్మీడియట్, పదో తరగతులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారులు జానకిరామ్, కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోఆర్డినేటర్ జె.నరసింహులు పేర్కొన్నారు. మండల అభివృద్ధి కాన్ఫరెన్స్ హాల్లో ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారులు మాట్లాడుతూ మండలంలోని 14 సంవత్సరాలు నిండిన నిరక్షరాస్యులను దూరవిద్య విధానంలో చేర్పించాలని ఉపాధ్యాయులను సూచించారు. పదో తరగతికి రిజిస్ట్రేషన్ ఫీజు రూ.100, అడ్మిషన్ ఫీజు జనరల్ కేటగిరి పురుషులకు రూ.1300, ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు రూ.900 చెల్లించాలన్నారు. ఇంటర్మీడియట్‌కు రిజిస్ట్రేషన్ ఫీజు రూ.200, జనరల్ కేటగిరీలకు రూ.1400, ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు రూ.100 ఫీజు చెల్లించాలన్నారు. ఇంటర్మీడియట్‌కు 15 సంవత్సరాలు నిండిన మహిళ, పురుషులు, దివ్యాంగులు, ఎక్స్ సర్వీస్ మెన్స్, ట్రాన్స్ జెండర్ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి ఈ నెలాఖరులోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాల కోసం ఫోన్ 9441206811 నెంబర్ సంప్రదించాలని కోరారు.

ఎస్ఎంసి ఎన్నికలపై అవగాహన

ప్రజాశక్తి-అనంతసాగరం : 8వ తేదీ జరగబోయే ఎస్ఎంసి ఎన్నికల్లో కులాల వారీగా సభ్యులను ఎన్నుకోవాలని ఎంఇఒలు ఎం.జానకిరామ్, కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం ఎస్ఎంసి ఎన్నికలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారులు మాట్లాడుతూ ఎస్ఎంసి ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. ఎస్ఎంసి సభ్యుల్లో ఇద్దరు మహిళలు, ఒక పురుషుడు ఉండాలన్నారు. క్లాసుకు ముగ్గురు చొప్పున సభ్యులను ఎన్నుకోవాలని ఆ సభ్యుల్లో ఒక చైర్మన్, వైస్ చైర్మన్‌ను ఎన్నుకోవాలన్నారు. 8వ తరగతి చదువుకునే విద్యార్థుల తల్లిదండ్రులే చైర్మన్ అర్హులని అన్నారు. 9, 10 తరగతిలో విద్యార్థుల తల్లిదండ్రులకు ఓటు వేసే హక్కు ఉంటుందన్నారు. 8వ తేదీ ఉదయం 10 గంటలకు కమిటీ సభ్యులు ఎన్నుకొని మధ్యాహ్నం 3 గంటలకు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నుకొని మొదటి ఎస్ఎంసి సమావేశం నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

రామిరెడ్డికి ఎంఎల్‌ఎ నివాళులు

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలోని పాతూరుకు చెందిన టిడిపి నేత, రైతు నాయకుడు పులిగుంట రామిరెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మంగళవారం ఆయన మృతదేహాన్ని దర్శించి, పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాఘవేంద్రకు డాక్టరేట్

ప్రజాశక్తి-కావలి : కావలి విక్రమ సింహపురి యూనివర్సిటీ కాలేజీలో కామర్స్ డిపార్ట్‌మెంట్ రీసెర్చ్ స్కాలర్‌గా పనిచేస్తున్న రావూరు రాఘవేంద్రకు డాక్టరేటు పురస్కారం లభించింది. కామర్స్ విభాగాధిపతి ఆచార్య బిలుమూడి శ్రీనివాసరావు పర్యవేక్షణలో, "ఫైనాన్షియల్ పర్ఫామెన్స్ ఆఫ్ సెలెక్టెడ్ పబ్లిక్ సెక్టార్ బ్యాంక్స్ అండ్ ప్రయివేట్ సెక్టార్ బ్యాంక్స్ ఇన్ ఇండియా : ఏ కంపారిటివ్ స్టడీ" అనే అంశంపై రాఘవేంద్ర రావు పరిశోధన చేశారు. ఈ పరిశోధనలో భాగంగా మూడు పబ్లిక్ బ్యాంకులను, మూడు ప్రయివేటు బ్యాంకులను ఎంపిక చేసుకొని, వాటి సేవలను, సమర్థనీయతను వివిధ కోణాల నుంచి విశదీకరించారు. తన పరిశోధన వల్ల ప్రయివేట్ బ్యాంకులు, పబ్లిక్ బ్యాంకుల కంటే అనేక విషయాలలో సమర్థవంతంగా ఉన్నాయని తేలిందని, పబ్లిక్ బ్యాంకులు తమ సామర్థ్యాన్ని పెంచుకొనే విధంగా తగిన సూచనలు చేయటం జరిగిందని రాఘవేంద్ర రావు తెలిపారు. తన పరిశోధనకు మార్గదర్శకత్వం చూపిన ఆచార్య బిలుమూడి శ్రీనివాసరావుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర రావుకు కామర్స్ డిపార్ట్‌మెంట్ అధ్యాపకులు, సహస్కాలర్స్, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

'ఉపాధి' పనులు పరిశీలన

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని కొత్తపల్లి గ్రామంలో మంగళవారం ఎపిఒ దయాసాగర్ ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలువ పూడికతీత పనులు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. ఉపాధి పనులకు 76 మంది కూలీలు హాజరయ్యారన్నారు.

అరుణోదయ క్లాత్ మార్కెట్ వార్షికోత్సవం

ప్రజాశక్తి-కావలి : అరుణోదయ క్లాత్‌మార్కెట్ 43వ వార్షికోత్సవ వేడుక కార్యక్రమంలో ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ వస్త్రవ్యాపార రంగంలో "మినీ బొంబాయి"గా కావలికి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని తెలిపారు. 43 సంవత్సరాల క్రితమే కావలి సరిహద్దున వస్త్ర వ్యాపారం కోసం కాంప్లెక్స్ నిర్మించి, ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న వ్యాపారులను ఎంఎల్ఎ అభినందించారు. వ్యాపారస్తులకు అండగా ఉంటానని తెలిపారు. టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, టిడిపి నాయకులు పోతుగంటి అలేఖ్య, చల్లా రామక్రిష్ణ, తటవర్తి రమేష్, తటవర్తి వాసు, బిజెపి నాయకులు కందుకూరి వెంకట సత్యనారాయణ, సిపిఐ సత్యం, కట్టుబడిపాలెం బ్రహ్మానందం, మండ కిరణ్, అమరా వెంకటేశ్వర్లు, అమర నాగేశ్వరరావు, చెన్నా సత్యనారాయణ, బొచ్చు వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలన

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని ముస్తాపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలను మెయిన్, ఉర్దూ, ఎస్‌టి పాఠశాలలను ఎంఇఒ-2 కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల బోధన నైపుణ్యాలను, సామర్థ్యాలను ఆయన పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని ఆయన తనిఖీ చేసి నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

నీరందించాలని మహిళల రాస్తారోకో..

ఆత్మకూరు, అనంతసాగరం మండలాల్లో సిపిఎం ఆధ్వర్యంలో మహిళలు రోడ్డుపై బైఠాయించి ఆందోళనలు

ఆత్మకూరు, అనంతసాగరం మండలాల్లో మహిళల రాస్తారోకో

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలోని 21వ వార్డు కొండారెడ్డి హాస్పిటల్, వెంకటేశ్వర హాస్పిటల్ ఏరియాలలో గత 4రోజుల నుండి తాగునీటి సరఫరా లేదని, ఎవరిని అడిగినా సరైన సమాధానం లేదని సిపిఎం మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్ సంధానిబాషా అన్నారు. మంగళవారం పట్టణంలోని చావడి పక్కన రోడ్డులో బిందెలతో ఏరియా మహిళలు సిపిఎం నాయకులతో కలిసి రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మాజీ వైస్ చైర్మన్ షేక్.సంధాని మాట్లాడుతూ గత నాలుగు రోజుల నుండి ప్రజలకు నీళ్లు అందించకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎవరిని అడిగినా సరైన సమాధానం లేదని గత నెల రోజుల నుండి రాత్రి 7గంటలకు ఒకరోజు 11 గంటలకు ఒకరోజు నీటిని విడుదల చేస్తున్నారని తెలిపారు. అదేమని అడిగితే దానికి సమాధానం లేదని, గత నాలుగు రోజుల నుండి నీళ్లు వదలడమే మానేశారని విమర్శించారు. ఏమంటే మోటర్ చెడిపోయిందని అంటున్నారన్నారు. అంతపెద్ద మున్సిపాలిటీకి మోటర్ ఒకటే ఉంటదా.. స్పేర్ పెట్టుకోరా.. లేదా ఇది లెక్కలేని తనమా అని ప్రశ్నిస్తున్నా మన్నారు. నాలుగు రోజుల నుండి నీళ్లు రాకపోతే ప్రజలు ఏ విధంగా ఇబ్బందులు పడతారో ఆలోచించరా అని ప్రశ్నించారు. ఇకనైనా మోటర్ రిపేర్ చేసి వెంటనే నీళ్ళు ప్రజలకు అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మంచాలపల్లి ఎస్‌సి కాలనీ వాసులకు వారం రోజుల నుండి పంచాయతీ నీరు రావడం లేదని, వారికి మంచినీరు అందించాలని సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం రాస్తారోకో చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ వారం రోజుల నుండి నీళ్ళు రాకపోవడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మంచి నీళ్ళు కొనుగోలు చేసి తాగాల్సిన పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. చేతి పంపు ఉన్న నీళ్ళు రావడం లేదని, కనీసం వాడుకోవడానికి కూడా నీళ్ళు లేక ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులు స్పందించి మంచినీటి సమస్యను పరిష్కరించాలన్నారు. మంచాలపల్లి సిపిఎం శాఖ కార్యదర్శి కమతం వెంకటేశ్వర్లు, కాకి రవి, భూమన శంకరయ్య తదితరులున్నారు.

పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి అవసరం

ప్రజాశక్తి-కావలి

కొత్త ప్రభుత్వం గతంలో అమలవుతూ వస్తున్న అన్ని పథకాలను యథావిధిగా అమలు జరుపుతూ "ప్రభుత్వ విద్యాలయాలకు వెన్నుదన్నుగా "నిలవాలని కావలి ఉమెన్స్ ఫోర్స్ సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. పాఠ్యపుస్తకాలు విద్యార్థుల సంఖ్యకు తగినట్లు సరఫరా చేయకపోవడం వల్ల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థులకు తగిన నిష్పత్తిలో ఉపాధ్యాయులను నియమించక పోవడం వల్ల బోధనా అభ్యసన ప్రక్రియ ఆశించిన దానికన్నా చాలా తక్కువ జరుగుతుండటం సహజమన్నారు. మూడు వందల మందికి ఒకరిద్దరు టీచర్లు ఏవిధంగా బోధన చేయగలరన్నారు. మధ్యాహ్న భోజన కమిటీలను యథాతథంగా కొనసాగించాలన్నారు. పాఠశాల విద్యాకమిటీ ఎన్నికల్లో రాజకీయ పార్టీల రంగులు పులమకుండా చూడాలన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం భౌతిక వనరులను అభివృద్ధి చేయాలన్నారు. మధ్యలో విద్యను ఆపిన డ్రాప్ అవుట్స్‌ను ప్రయివేట్ పాఠశాలల్లో చేర్చామని సాక్షాత్తూ ముఖ్యమంత్రి చెప్పడం ప్రభుత్వ పాఠశాలలను తక్కువ చేయడమవుతుందన్నారు. మధ్యాహ్న భోజనం మెనూలో మార్పులు విద్యార్థులకు మేలు జరిగేలా ఉండాలని కోరారు. ఎయిడెడ్ పాఠశాలల్లో ప్రస్తుత మున్న సిబ్బంది తీవ్ర కొరతను పూర్తిచేసి ప్రోత్సహించాలన్నారు. ఎయిడెడ్ పాఠశాలలకు ఉండాల్సిన రూపురేఖలు, క్రీడా స్థలాలు, కార్పొరేట్ విద్యాలయాలతో పోలిస్తే ఎంతో మెరుగ్గా ఉన్నా, ప్రభుత్వ ప్రోత్సాహం తగినట్లు లేక గొప్పపేరున్న, స్వర్ణోత్సవ చరిత్ర గలిగిన విశ్వోదయ పాఠశాలల వంటి ఆ పాఠశాలలు నిర్వీర్యం అవుతూ ఆందోళనకరంగా ఉన్నాయన్నారు. కార్పొరేట్ విద్యాభివృద్ధికి మళ్లకుండా ప్రభుత్వ విద్యను ప్రభుత్వం పురోగమించే విధంగా చర్యలు చేపట్టి విద్యాభివృద్ధిలో తమ ప్రత్యేకతను ఋజువు చేసు కోవాలన్నారు. సిలబస్‌లో నైతిక విలువల బోధనను తప్పనిసరి చేయాలని కావలి ఉమెన్స్ ఫోర్స్ సభ్యులు సి.శారద, షేక్.ఫాతిమా, టి.సుజాత, షేక్.నూర్జహాన్, చైతన్య, తదితరులు కోరారు.

ఉదయగిరిని జిల్లా చేయాలని వినతి

ప్రజాశక్తి-ఉదయగిరి

వినతిపత్రం అందజేస్తున్న ఉద్యమ నాయకులు

వెనుకబడి ఉన్న ఉదయగిరి ప్రాంతాన్ని జిల్లాగా ఏర్పాటు చేయాలని హోమ్ మినిస్టర్ అనితను జిల్లా ఉద్యమ నేతలు కోరారు. మంగళవారం అమరావతిలో హోమ్ మినిస్టర్ వంగలపూడి అనిత ఉదయగిర జిల్లా నేతలు కలిసి ఆవశ్యకతను రిప్రెజెంటేషన్ చేశారు. ఈ సమన్వ ఉద్యమ నేతలు మాట్లాడుతూ అభివృద్ధికి నోచక, వనరుల లేమితో కొట్టుమిట్టాడుతూ జనావాస లేమి ప్రాంతంగా మారుతున్న ఉదయగిరిని, పరిసర నియోజక వర్గాలను కలిపి ప్రత్యేక జిల్లాగా చేయాలని జిల్లా సాధన ముఖ్య నేతలు కోరారు. గత ప్రభుత్వపు జిల్లాల విభజనలో తమ ప్రాంతానికి అన్యాయం జరిగిందని, తమ డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకొన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయగిరి, ఆత్మకూరు, కనిగిరి, బద్వేలు, గిద్దలూరు నియోజవర్గాల పరిధిలోని 21మెట్ట మండలాలు అన్ని రంగాల్లో పూర్తిగా వెనుకబడి ఉన్నాయని ముఖ్యమంత్రికి విన్నవించారు. మూడు జిల్లాల వాసులకు మేలు జరుగుతుందన్నారు. జిల్లా ఏర్పాటు ద్వారా రవాణా, మౌలిక వసతుల కల్పన, విద్య, వైద్య రంగాలు, వ్యవసాయ రంగాలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మంత్రి సానుకూలంగా స్పందించారు. మంత్రిని కలిసిన వారిలో జిల్లా ఉద్యమ నాయకులు డాక్టర్ కె.వేణుగోపాల్, అన్నంరెడ్డి ఆంజనేయులు రెడ్డి, రాఘవేంద్ర పాల్గొన్నారు.

జెవివి ఆధ్వర్యంలో 'హిరోషిమా డే'

మాట్లాడుతున్న జెవివి నాయకులు

ప్రజాశక్తి-కావలి : పట్టణంలోని జెడ్‌పి బాలికోన్నత పాఠశాలలో పట్టణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళ వారం జిల్లా జె.వి.వి. నాయకులు పాపిశెట్టి. జానకిరామ్ అధ్యక్షతన 'హిరోషిమా డే' నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖ డాక్టర్ బెజవాడ.రవికుమార్, ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ అల్లం.శ్రీనివాసులు "ప్రపంచ శాంతి – అణు యుద్ధం విపత్కర పరిణామాలు" అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అణుఆయుధాల ప్రమాదాలపై విద్యార్థులు అవగాహన చేసుకోవాలని పిలుపునిచ్చారు. పాఠశాల పధానోపాధ్యాయురాలు ఎ.వి.ఎం. శేషమ్మ, జె.వి.వి. కోశాధికారి టి.సుబ్బరామశర్మ, సభ్యులు కె.జాన్, ఎస్.కె.ఖాదర్ బీ, పాఠశాల ఉపాధ్యాయులు రామ్మోహన్ రావు, సుకుమార్, మాల కొండయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : డాక్టర్ రామ్‌సెంటర్ జవహర్ భారతి విశ్వోదయ ఆధ్వర్యంలో కావలి పాతఊరు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మంగళ వారం హిరోషిమా డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల హెచ్‌ఎం సుబ్బారావు అధ్యక్షత వహించారు. డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర రెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి మాట్లాడారు.

దళితులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి - కావలి : చుండూరులో మృతి చెందిన దళితులకు ఇప్పటికైనా న్యాయం జరగక పోవడం అన్యాయమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. మంగళవారం కావలి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ గుంటూరు జిల్లా చుండూరులో 1991 ఆగస్టు 6వ తేదీన సినిమా హాలులో జరిగిన చిన్న గొడవ కారణంగా ఆ గ్రామ దళితులను ఆ రోజు రాత్రి 12మందిని ముక్కముక్కలు నరికి, తుంగభద్ర నదిలో వేశారన్నారు. ముక్కలు ముక్కలు చేయడంతో శవాలు కానరాని పరిస్థితులలో ఉన్నాయని దాదాపు 12మంది దాకా మతి చెందారని తెలిపారు. ఈ విషయంపై గుంటూరు జిల్లా కోర్టు ఒక్కొక్కరికి యావజ్జీవ శిక్ష వేసినా దళితులకు న్యాయం జరగలేదన్నారు. కార్యక్రమంలో ముక్కు మోహన్‌రావు, జరుగుమల్లి విజయరత్నం, ఆలూరి.బ్రహ్మయ్య, డి.రమేష్, ఆత్మకూరి బాలచంద్ర, జి.నాయుడు, తిరుపతి, పి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

కులాల ధ్రువీకరణపై విచారణ

ప్రజాశక్తి-ఉదయగిరి : మోచి, ముచ్చి ఎస్‌సి–బి కులాల ధ్రువీకరణ విచారణపై ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ షేక్ జహీర్ బాబు తమ రెవెన్యూ సిబ్బందితో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన యూనియన్ రోడ్ మార్కెట్ దగ్గర ఉన్న వారి కుటుంబ సభ్యులను విచారణ చేపట్టి మాట్లాడుతూ ఉదయగిరిలో మోచి, ముచ్చి కులానికి చెందిన 15 కుటుంబాలు ఉన్నాయన్నారు. 2016 సంవత్సరాల వరకు కుల ధ్రువీకరణ పత్రాలు అందజేశారని ఆ తర్వాత నిలుపుదల చేశారన్నారు. వాటి గల కారణాలపై విచారణ చేపట్టి ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామన్నారు.

పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

సీతారామపురం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంఇఒ మస్తాన్‌వలీకి యుటిఎఫ్ మండల నాయ కులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓగురువాండ్ల పల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 3, 4, 5 తరగతులను బోధించడానికి ఒక సెకండరీ గ్రేడ్ టీచర్‌ను తాత్కాలిక ప్రాతిపదికన డిప్యూటేషన్‌పై నియమిం చాలని కోరారు. బసినేనిపల్లి జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలలో ఎసినగర్‌లోని ఎంపిపి పాఠశాల విద్యార్థులను 3, 4, 5 తరగతుల విద్యార్థులను విలీనం చేయడం జరిగిందని, విలీన ప్రక్రియ సమయంలో నేషనల్ హైవే మంజూరు కాకపోవడం ప్రస్తుతం కావలి టు సీతారామపురం నేషనల్ హైవే మంజూరయ్యి పనులు జరుగుతున్న సందర్భంగా తిరిగి 3, 4, 5 తరగతుల విద్యార్థులను ఎసినగర్ ప్రాథమిక పాఠశాలకు పంపాలని కోరారు. అదేవిధంగా తురకపాలెంలోనే ఏయిడెడ్ స్కూల్లోని రికార్డులను సమీపంలోని ఎంపిపి లేదా ఉర్దూ పాఠశాలలకు అందించాల్సిందిగా కోరామన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎడమ తిరుపతయ్య, యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భోగ్యం శ్రీనివాసులు, గొడ్ల వీటి వెంకటేశ్వర్లు, కోశాధికారి నరసింహారాజు, గౌరవ అధ్యక్షులు రంతూజానీ, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెడికల్ క్యాంప్

ప్రజాశక్తి-బిట్రగుంట

బిట్రగుంట రైల్వే హాస్పిటల్‌లో ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ సౌజన్యంతో బిట్రగుంట రైల్వే ఉద్యోగులు విశ్రాంతి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రభాకర్ సిఎంఎస్ డాక్టర్ రమణారావు, ఎసిఎంఎస్ సకారంతో రైల్వే విశ్రాంతి ఉద్యోగులకు, ఆన్‌డ్యూటీ ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో కార్డియాలజిస్ట్, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, గైనకాలజీ, ఆర్థోపెడిక్, ఆప్తలమాలజీ, జనరల్ మెడిసిన్ వైద్య నిపుణులతో పేషెంట్లకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. శిబిరంలో సుమారు 200కి వైద్య సేవలు నిర్వహించారు. ఈసీజీ, కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు కిమ్స్ వైద్యశాల వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ కపిల్ కార్తికేయ రెడ్డి, డాక్టర్ ఐవి రెడ్డి, డాక్టర్ వి.అశోక్‌కుమార్, డాక్టర్ సుజని, డాక్టర్ హైందవి, డాక్టర్ రామాంజనేయులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎను కలిసిన పాలిటెక్నిక్ కళాశాల సిబ్బంది

ప్రజాశక్తి-కావలి

కావలి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.సుశీల్ కుమార్ ప్రియా, కళాశాల అధ్యాపక బృందం మంగళవారం ఉదయం 10గంటలకు కావలి నియోజకవర్గ ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డిని ఆయన నివాసంలో గౌరవంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కళాశాలకు సంబంధించిన వివిధ సమస్యలను ప్రిన్సిపాల్ ఎంఎల్ఎకు వివరించారు. సమస్యలను అధ్యయనం చేసి, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీనిచ్చారు. పాలిటెక్నిక్ కళాశాల 2009లో కావలిలో ఏర్పడుటకు అప్పట్లో దారి తీసిన పరిస్థితులను దానికి తనవంతు కృషిని ఎంఎల్ఎ సిబ్బందితో గుర్తుచేసుకున్నారు.

పలుచోట్ల తల్లిపాల వారోత్సవాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణ పరిధిలోని ఎల్‌ఆర్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రం–2లో మంగళవారం సిడిపిఒ సునీలత, సూపర్‌వైజర్ ఆదేశాల మేరకు అంగన్‌వాడీ కార్యకర్తలు సుప్రజ, షకీలా తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ పిహెచ్‌సి వైద్యురాలు డాక్టర్ అస్మా హాజరై తల్లిపాల ఆవశ్యకతను గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపిహెచ్‌ఇఒ సుధాకర్, ఎఎన్‌ఎం పద్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మర్రిపాడు సెక్టార్ మిక్స్‌డ్ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాధ పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్ చంద్రకళ, వర్కర్ లక్ష్మీదేవి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని తిమ్మారెడ్డిపల్లి ఎస్‌సి కాలనీ అంగన్‌వాడీ కేంద్రలో మంగళవారం అంగన్‌వాడీ కార్యకర్త శైలజ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి తిమ్మారెడ్డిపల్లి, కొండారెడ్డిపల్లి అంగన్‌వాడీలు రజియా, పి.తిరుపతమ్మ, హెచ్‌ఎం మాలకొండయ్య హాజరయ్యారు.

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని ఊటుకూరు, పట్టపాలెం, కొత్తూరు గ్రామాలలో మంగళవారం అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమణి అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహించారు.

ప్రజాశక్తి-కావలి : కావలి ఏరియా ఆసుపత్రి మహిళా డాక్టర్ల వింగ్, పింక్ మిషన్‌ల ఆధ్వర్యంలో, కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సహకారంతో మంగళవారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో తల్లిపాలపై అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉమెన్స్ డాక్టర్ల వింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఉషా సతీష్, సెక్రటరీలు డాక్టర్ రాష్మి, డాక్టర్ రమ్య, పింక్ మిషన్ వింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఉషా పార్థసారథి, సెక్రటరీ డాక్టర్ లక్ష్మీ, ఐ.ఎం.ఎ. సభ్యులు డాక్టర్ కె.సుబ్బారావు, డాక్టర్ బెజవాడ రవికుమార్, డాక్టర్ సతీష్, సుధీర్, డాక్టర్శ్రీను, డాక్టర్ గోపి పాల్గొన్నారు.

ఎంపిడిఒగా శ్రీదేవి బాధ్యతలు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలానికి ఇఒపిఆర్‌డిగా పనిచేసిన శ్రీదేవి ఉద్యోగోన్నతిపై మంగళవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నూతన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ శ్రీదేవి మాట్లాడుతూ మండలంలోని సమస్యలను ప్రజలు నిర్భయంగా తమ దృష్టికి తీసుకొని వస్తే సమస్యలను వెంటనే పరిష్కారమయ్యేలా తగుచర్యలు తీసుకుంటామని తెలిపారు. నూతన బాధ్యతలు స్వీకరించిన ఎంపిడిఒ అధికారి శ్రీదేవికి కార్యాలయ సిబ్బంది సన్మానించారు.

పాఠశాల కమిటీ ఎన్నికలపై సమీక్ష

ప్రజాశక్తి-ఉదయగిరి : పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలపై అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఎంఇఒ–2 తోట శ్రీనివాసులు సమావేశం నిర్వహించారు. మంగళవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో 8వ తేదీ జరగబోవు పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలపై, మనబడి మన భవిష్యత్తు పనులు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం నిర్వహణపై అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు నిర్వహించి చైర్మన్ వైస్‌చైర్మన్, సభ్యులను ఎన్నుకోవాలని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నియమ నిబంధన ప్రకారం జరిగే విధంగా ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలన్నారు. ఎన్నికల అనంతరం పాఠశాల చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యుల వివరాలను మండల విద్యాశాఖ అధికారి వారి కార్యాలయమునకు తెలిపి ఏదైనా సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకొని రావాలని కోరారు. మధ్యాహ్నం బడి భోజనంను మెనూ ప్రకారం కూరలలో విద్యార్థుల సంఖ్యను బట్టి పప్పులు, నూనెలు కూరగాయలు వేసే విధంగా చూడాలని తెలిపారు.

విద్యాసామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు ఎస్‌వి ప్రజావైద్యశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జాగర్లమూడి ప్రణీత్ చౌదరి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన అభిమాని తోడేటి ఆశోక్ ఆధ్వర్యంలో మురగళ్ల గ్రామ పాఠశాల విద్యార్థులకు విద్యాసామగ్రిని అందజేశారు. మంగళవారం నిర్వహించిన జన్మదిన వేడుకల్లో తొలుత విద్యార్థులు, ప్రజలతో కలిసి కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. డాక్టర్ ప్రణీత్ జన్మదినం సందర్భంగా విద్యాసామగ్రిని అందజేసిన డాక్టర్ కుమార్, సన్నిహితులకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు శ్రీలత, అంగన్‌వాడీ కార్యకర్త తోడేటి మల్లీశ్వరి, తదితరులున్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, వలేటివారిపాలెం మండలం కలవళ్ల గ్రామ నివాసి **అబ్బూరి చందు, S/o మాల్యాద్రి** కి చెందిన **U8432852** **నెంబరు** గల **ఒరిజినల్ పాస్ పోర్టు** కలవళ్ల గ్రామం నుండి మండల కేంద్రమైన వలేటివారిపాలెంకు బస్సులో వెళ్తుండగా పోయినది. దొరికినవారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు,
అబ్బూరి చందు, తండ్రి **మాల్యాద్రి,**
కలవళ్ల గ్రామం, వలేటివారిపాలెం మండలం,
ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా.
సెల్: **9705097703.**

పబ్లిక్ నోటీసు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కందుకూరు మండలంలోని కోవూరు గ్రామ కాపురస్థుడైన **నలమోతు వెంకటేశ్వర్లు** గారి కుమారుడు **శివయ్య** అను నా కక్షిదారుడు ఇచ్చిన సంజాయిషీ మేరకు ఇచ్చుచున్న పబ్లిక్ నోటీసు.

నా క్లయింటు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్థిని కందుకూరు పట్టణంలోని గోపాల్‌నగర్ వాస్తవ్యులైన **గోసు పోతురాజు** గారి కుమారుడు **కోటయ్య** గారి వద్ద కొనుగోలుచేసి కందుకూరు సబ్ రిజిస్ట్రారు ఆఫీసు నందు **తే20-10-2007ది**న రిజిష్టరు **విక్రయ దస్తావేజు నెం.4349/2007** గా తన పేరిటకు రిజిష్టరు చేయించుకొని,తదాది సర్వ సంపూర్ణ హక్కు భుక్తములతో అనుభవించు చున్నాడు. సదరు విక్రయ సమయంలో సదరు విక్రయ దస్తావేజునకు సంబంధించిన లింకు డాక్యుమెంట్లు అనగా రిజిష్టరు **విక్రయ దస్తావేజు నెం.1132/2003 తే05-06-2003ది** మరియు రిజిష్టరు **విక్రయ దస్తావేజు నెం.2327/1982, తే22-09-1982ది** లను నా క్లయింటునకు **గోసు కోటయ్య** గారు చెందజేసియున్నారు. నా క్లయింటు **నలమోతు శివయ్య,** కోవూరు గ్రామం నుండి కందుకూరు పట్టణమునకు మోటారు సైకిల్ పైన వచ్చు సందర్భంలో సదరు రెండు లింకు డాక్యుమెంట్లు అనగా రిజిష్టరు **విక్రయ దస్తావేజు నెం. 1132/2003** మరియు రిజిష్టరు **విక్రయ దస్తావేజు నెం.2327/1982** పోయినవి. సదరు విషయమై కందుకూరు రూరల్ పోలీస్ స్టేషన్ నందు రిపోర్టు ఇవ్వగా సదరు పోలీసువారు సదరు రెండు డాక్యుమెంట్లు దొరకటం సాధ్యం కాదని **తే03.08.2024ది**న నా క్లయింటు పేరిటకు సర్టిఫికేట్ మంజూరు చేసియున్నారు. సదరు నా క్లయింటు **నలమోతు శివయ్య** గారు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్థిని కందుకూరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెయిన్ బ్రాంచ్ నందు తనఖాగా వుంచి లోను తీసుకొనుటకు ప్రయ త్నించుచున్నాడు. కావున సదరు పై తెలియజేసిన రెండు లింకు డాక్యుమెంట్లు ఎవ్వరికైనా దొరికనట్లయితే నాకు గానీ, నా క్లయింటునకు గానీ ఇవ్వవలెను. అదే విధంగా సదరు నా క్లయింటు షెడ్యూలు దాఖలా ఆస్థిని తనఖాగా ఉంచి సదరు బ్యాంకు నందు తీసుకొనబోవు లోను విషయమై ఏమైనా అభ్యంతరములు ఉన్నచో ఈ దినము మొదలు మూడు రోజులు లోపు తెలియజేయవలెను. లేనిచో ఎటువంటి అభ్యంతరములు మరియు ఆక్షేపణలు లేని నిర్వివాదమైన ఆస్థిగా ధృవీకరించబడును.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా, (ప్రస్తుత శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా) మార్కాపురం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ (ప్రస్తుతం నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్) – కందుకూరు సబ్ డివిజన్ మరియు సబ్–రిజిస్ట్రేషన్– కందుకూరు మునిసిపాలిటీ మరియు పట్టణం –కందుకూరు గ్రామ సర్వే నెం.761 లోని య2.28 సెంట్ల కు సరియగు కందుకూరు పట్టణం నందలి 7వ వార్డు, 2వ బ్లాకున్నూ అయిన గోపాల్ నగర్‌లోని డోర్ నెం.7-2-111 (7) రు గల ఇంటికి ఆగ్నేయ మూలన నా క్లయింటునకు హక్కుగల 30 గదులు లేదా 240 చదరపు గజముల స్థలము నకు హద్దులు: తూర్పు: గుమ్మడి బాలయ్య స్థలం, దక్షిణ: దాసరి మాల్యాద్రి స్థలం, పడమర : మునిసిపాలిటీ రోడ్డు, ఉత్తరం : మునిసిపాలిటీ రోడ్డు.

కందుకూరు
తేది: 07-08-2024

ఇట్లు
యం.మల్లికార్జున రావు, బి.కాం., బి.ఎల్.,
న్యాయవాది, కందుకూరు.

జనరల్ నోటీసు

ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని **పంచాగ్నుల వెంకట సుబ్రహ్మణ్యం,** తండ్రి **వెంకటరమణయ్య** గారు శ్రీ **యడవల్లి శీతారామ్,** తండ్రి **వెంకటరామయ్య** గారి వద్ద నుండి రిజిష్టర్డు విక్రయ పత్రం **తేది: 16-07-1959 దాక్యుమెంటు నెం.1815/1959** ద్వారా కొనుగోలు చేసినారని, సదరు **పంచాగ్నుల వెంకట సుబ్రహ్మణ్యం** గారు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని గురించి ఎటువంటి వ్రాతపూర్వకమైన ఏర్పాట్లు చేయకనే **తేది: 12-10-1990** న కాలం చేసినారని, ఆయన తదనంతరం ఆయన భార్య శ్రీమతి **పంచాగ్నుల సరస్వతి,** కుమార్తె శ్రీమతి **గుంటూరు పద్మావతి** మరియు కుమారుడు **పంచాగ్నుల వెంకట సుబ్రహ్మణ్యం** గార్లకు హిందూ వారసత్వరీత్యా క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తి సంక్రమించగా, సదరు **సరస్వతి** గారు కూడా **తేది: 06-03-2011** కాలం చేసినారు. ఆమె తదనంతరం క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తి **పద్మావతి, పంచాగ్నుల వెంకట సుబ్రహ్మణ్యం** గార్లకు పూర్తి హక్కులు కలవని చెప్పుచున్నారు. సదరు **పద్మావతి** గారికి కుమార్తె **& పంచాగ్నుల వెంకట సుబ్రహ్మణ్యం** గారికి భార్య అయిన **గుంటూరు బాల సుందరి** గారు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని నాక్లయింట్ అయిన M/s. SMFG India Home Finance Company Ltd., Nellore Branch వారికి తనఖా ఉంచి రుణ సౌకర్యము పొందుటకు సంప్రదించినారు. కావున క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవ్వరికైనను ఆక్షేపణలు / అభ్యంతరములు ఉన్నయెడల ఈ పత్రికా ప్రకటన తేది నుండి **7 రోజులలోపల** ఈ క్రింది అడ్రస్సుకు లిఖితపూర్వకముగా సరియగు ఆధారములతో తెలుపుకోవలసినది. లేనిచో నా క్లయింట్ శ్రీమతి **గుంటూరు బాల సుందరి** గారికి రుణము మంజూరు చేసెదరు. తదుపరి వచ్చు ఆక్షేపణలు నాక్లయింట్‌ను బద్ధగించవు.

ఆస్తిషెడ్యూలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్టు యిలాకా, నెల్లూరు సబ్ రిజిస్ట్రారులో చేరిన మధ్వపతివారి స్ట్రీట్, పాత డోర్ నెం.392/1, కొత్త డోర్ నెం.825, ప్రస్తుత డోర్ నెం.16/276 రు గల పెంకుటిల్లుకు **హద్దులు** : (as per mortgage deed Sy.No.315) **తూర్పు:** జి. వెంకట రావు గారి యిల్లు, **దక్షిణం:** డి. వెంకొబరావు గారి స్థలం, **పడమర** : డి.వెంకొబరావు గారి యిల్లు, **ఉత్తరం:** రాజ వీధి, యీ హద్దులలోని 11 అంకణములు ఖాళీ స్థలము మరియు 11 అంకణములలో కట్టుబడి వెరశి 22 అంకణములు లేక 176 చ॥గ॥ స్థలము, యిందుకు సంబంధించిన యావత్తు యీజ్‌మెంటు హక్కులతోటి.

యస్.వి.విజయలక్ష్మీ, ఎం.కాం., బి.ఎల్.,
అడ్వకేట్,డోర్ నెం.20-1-189,మొదటి అంతస్తు,
సరస్వతి సమాజం ప్రక్కన, మూలాపేట,
నెల్లూరు-524003. సెల్: **98660 22728**